



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 27 జూన్ 2025 పేజీలు 12


## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల

# సమావేశంలో రగడ

- పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు ఇవ్వాలి
- సమావేశాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు
- రఘువీరా రెడ్డికి పదవి ఇవ్వాలి
- రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించిన రఘువీరారెడ్డి అభిమానులు





**ధారూర్,మేజర్ న్యూస్ (జూన్ 26):** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డా రఘువీరా రెడ్డికి పదవి ఇచ్చిన తర్వాతనే మండలంలో కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని రఘువీరారెడ్డి అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో కొత్త కమిటీలు వేయాలని పార్టీ పరిశీలకులు సమావేశంలో మాట్లాడుతుండగా నాయకులు స్టేజి పైకి వెల్లి అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా,అధికారంలో లేకపోయినా ప్రతిపక్షం లో వున్నా 25 సంవత్సరాల నుండి ధారూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని ముందంజలో ఉంచిన ఘనత రఘువీరారెడ్డి కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉండి కూడా ఇప్పటివరకు పార్టీ ఎలాంటి పదవి ఇవ్వ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి ధారూర్ మండలం నుండి మిగతా 3లో

## మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- చెడు అలవాట్లవైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎస్పి నారాయణరెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 26)ః అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా అవగాహన ర్యాలీని జిల్లా ఎస్పితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రారంభించారు. జిల్లా యువజన క్రీడల శాఖ, శిశు సంక్షేమ శాఖ, మరియు పోలీసు శాఖా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పిలతో కలిసి జిల్లా కేంద్రం ఎన్ టి ఆర్ చౌరస్తా నుండి బి జే ఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు మిగతా 3లో

### ఇంజాపూర్ సర్వే నెంబర్ 199లో అక్రమ నిర్మాణాలను

# కూల్చివేసిన రెవిన్యూ అధికారులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 26) : ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అబ్దుల్లాపూర్మెట్ మండల తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి అన్నారు. మిగతా 2లో

## జల్‌పల్లిలో పకడ్బందీగా 100 రోజుల ప్రణాళిక

**తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం : మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్**

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 26):కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళిక జల్ పల్లిలో పకడ్బందీగా చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ తెలిపారు. ఈ మేరకు గురువారం జల్ పల్లి మున్సిపాలిటీలోని పలు వార్డులలో మున్సిపల్ సిబ్బందితో కలిసి, స్థానిక ప్రజలకు తడి, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... మిగతా 2లో



# కారుతో రైల్వే ట్రాక్ ఎక్కి ఓ మహిళ ఆత్మహత్యాయత్నం

- ఏడు కిలోమీటర్లు రైల్వే ట్రాక్ పై కారులో ప్రయాణించిన మహిళ
- రెండు గంటల పాటు రైల్వే ట్రాక్ పై మహిళ హల్చల్
- శంకర్పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో మహిళని పట్టుకున్న పోలీసులు
- ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతోనే ఆత్మహత్య కు ప్రయత్నించిన వైనం





శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 26) కారులో రైల్వే ట్రాక్ పై ఎక్కి ఓ మహిళ ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన శంకర్పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో నగరానికి చెందిన విజయలక్ష్మి, సుధీర్ కుమార్ల కూతురు ఓమికా సోనీ (34), నగరంలోని పుప్పాలగూడలో గల హెల్త్ క్రిస్ట్ అపార్ట్మెంట్లో 2019 సంవత్సరం నుండి నివాసం ఉంటుంది. ఈమె క్యాప్ జెమినీ కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగించేది. అయితే ఆమెకు 2022వ సంవత్సరంలో తన భర్తతో విడాకులు కాగా, అప్పటినుండి ఒంటరిగానే ఉండేది. ఇటీవల మూడు నెలల క్రితం తన ఉద్యోగం పోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమయింది. గత రెండు నెలల నుండి ఫోన్లో మాట్లాడకుండా మతిభ్రమించినట్లు వ్యవహరించేదని తల్లిదండ్రులు వాపోయేవారు. గురువారం రోజున తెల్లవారుజామున కారులో(కియా సోనేట్ %ూ 07 ఖదీ% 1604) బయలుదేరి తన కుక్కను నార్సింగ్ పోలీస్ స్టేషన్ సమీపంలో విడిచిపెట్టి, రింగ్ రోడ్డు పై నుండి కొండకల్ గేట్ వద్ద కారులో రైల్వే ట్రాక్ ఎక్కి సుమారు 7 కిలోమీటర్లు బుల్కాపూర్ మీదుగా శంకరపల్లి పోలీస్ స్టేషన్ సమీపము వరకు వచ్చింది. కొండకల్ రైల్వే గేట్ మెన్ శంకర్పల్లి రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వగా, రైల్వే అధికారులు చాకచక్యంగా ట్రాక్ ను క్రాసింగ్ చేసి కారును ఆపేశారు. వెంటనే రైల్వే అధికారులు శంకర్పల్లి నుండి నగరానికి వెళ్తున్న మూడు రైళ్లను, నగరం నుండి శంకరపల్లి వైపు వస్తున్న రెండు రైళ్ళను వెంటనే నిలిపివేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఆమె కారు అద్దాలు పగలగొట్టి ఆమెను బయటకు లాగారు. కార్ లో నుండి బయటకు లాగే సమయంలో ఆమె తన వద్దనున్న నాన్చాక్ చూపిస్తూ ప్రతిఘటించింది. వెంటనే ఆమెను పోలీసులు శంకర్పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు ఆమెను విచారించగా, ఆమె ఎటువంటి సమాచారం పోలీసులకు తెలుపలేదు. ఆమె తన తండ్రి యొక్క ఫోన్ నెంబర్ను మాత్రం పోలీసులకు తెలిపింది. వెంటనే ఆమెను శంకరపల్లి పోలీసులు చికిత్స నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఆమె డాక్టర్లకు చికిత్సకు సహకరించకపోవడంతో, అక్కడ వైద్యులు ఆమెను ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రికి తరలించాలని





అధికారులకు చెప్పగా, రైల్వే అధికారులు ఆమెను నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులను సమాచారం అడగగా, ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారులో రైల్వే ట్రాక్ ఎక్కిందని నాంపల్లి రైల్వే సీఐ శ్రీనివాస్ తెలిపారు.కాగా పోలీసులను దుర్భాషలాడినందుకు, విధులకు ఆటంకం కలిగించినందుకు శంకర్పల్లి పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు.

ఇంజాపూర్ సర్వే నెంబర్ 199లో అక్రమ నిర్మాణాలను

# కూల్చివేసిన రెవిన్యూ అధికారులు





**మొదటిపేజీ తరువాయి...** గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామం సర్వేనెంబర్ 199 లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేసిన, ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## జల్పల్లిలో పకడ్బందీగా 100 రోజుల ప్రణాళిక

**మొదటిపేజీ తరువాయి...** మున్సిపాలిటీ ప్రజలందరికీ తడి, పొడి చెత్త పై అవగాహన కల్పించే దిశగా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు రోడ్లపై చెత్తను వేయకుండా చూడాలని, చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి వచ్చే చెత్తను తడి, పొడి చెత్తలుగా వేరుచేసి, తడి చెత్తను ఆకుపచ్చ డబ్బాలో, పొడి చెత్తను నీలి డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని ప్రజలకు సూచించారు. ప్రజలందరూ తమ ఇంటి నుండి చెత్తను మున్సిపల్ వాహనాలకు అందించే ముందు సక్రమంగా వేరుచేసి, జల్ పల్లి స్వచ్ఛతకు కృషి చేయాలని కోరారు. అలాగే మున్సిపల్ ప్రజలు ప్లాస్టిక్ కవర్లను వాడకం తగ్గించాలని, ప్లాస్టిక్ వాడటం వల్ల అనేక రోగాలు సంక్రమిస్తాయని, ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధించి, ప్రతి ఒక్కరు జల్ పల్లి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఓ జ్యోతి రెడ్డి, ఎన్విరాన్మెంటల్ అధికారి శ్రీనివాస్, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు లేని ‘ ప్రజావేదిక ’

- ప్రజలు లేకుండానే ఉపాధి హామీ ప్రజా వేదిక నిర్వహణ
- అధికారుల కనుసన్నల్లోనే సామాజిక తనిఖీ కార్యక్రమం




మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 26) : ప్రజలు లేకుండానే ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని అధికారులు తూతూ మంత్రంగా నిర్వహించారు. 16వ విడత సామాజిక తనిఖీలో భాగంగా గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమం ప్రజలు లేకుండా అధికారులు, సిబ్బంది సమక్షంలో కానిచ్చేశారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. 2024-2025 సంవత్సర మధ్య కాలంలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 3.51కోట్లు ఫారెస్టు పనులు, రూ. 2.32 కోట్లతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ. 1.71 కోట్లతో పనులు చేయించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలు, లోటు పాట్లు గుర్తించేందుకే ప్రతి ఏడాది సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు, టిఏలు సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో అన్ని రిజిష్టర్లను మెయింటన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డివో అడిషినల్ పీడీ సుభాషిణి, ఎంపిడివో బాలశంకర్, అంబుడ్స్ మెన్ సునీత, విజిలెన్స్ కొండయ్య, ఏపిడి చరణ్ గౌతమ్, ఎంపివో ఉమారాణి, ఏపీవో వీరాంజనేయులు, ఇసి విమల, టెక్నికల్ అసిస్టెంట్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పార్టీ బలపేతం కోసమే నూతన కమిటీలు

★ టీడీపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జీ చింతకింది చక్రపాణి



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 26) : నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని టిడీపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ చింతకింది చక్రపాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు , కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ బక్కని నర్సింహులు, పార్లమెంటు అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచారి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని నాలుగు మున్సిపాలిటీ, నాలుగు మండలాల నూతన కమిటీలను ఎన్నుకోనున్నట్లు చెప్పారు. నూతన కమిటీల్లో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షుడు జక్క రాంరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వంగల కృష్ణ, మండల తెలుగు రైతు అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు మంగళారం రాములు, ఆరుట్ల టిడిపి గ్రామ అధ్యక్షుడు నూకం బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మహేశ్వరం, మేజర్ న్యూస్( జూన్ 26): మండలంలోని చిన్న తూప్రా గ్రామంలో గురువారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.తెలంగాణ రాష్ట్రం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన రైతు భరోసా పథకం లో భాగంగా రైతుల అకౌంట్లో రైతు భరోసా డబ్బులు జమ చేయడం సందర్భంగాకిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరవు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆధ్వర్యంలోఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఆదిల్, రమేష్, రవికుమార్, సతీష్, హరికృష్ణ, రాజు, అశోక్, రాజు, రాఘవేందర్, పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 26):జల్ పల్లి శ్రీరామ కాలనీలో దోమల బెడద నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టినట్టు మాజీ కౌన్సిలర్ కే లక్ష్మినారాయణ తెలిపారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉంటుందనే కారణంతో మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం సిబ్బందికి ఫాగింగ్ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు గురువారం మాజీ కౌన్సిలర్ కే లక్ష్మినారాయణ సూచనల మేరకు మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ కుమార్ సిబ్బందితో కలిసి శ్రీరామ కాలనీలో ఫాగింగ్ యంత్రాలతో దోమల నివారణకు చర్యలు చేపట్టారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...**
యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటు ందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు. జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ బారత దేశానికి యువత పట్టు కొమ్మ లాంటి వారని, యువత ఆరోగ్యంగా ఉన్నపుడే కుటుంబము ,దేశం బాగుపడుతుందని , విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మాదక ద్రవ్యాలు వాడటం వల్ల చెడు జరుగుతుందని మన రాష్ట్ర ముఖ్య మంత్రి ,డి జి పి అసెంబ్లీ కేంద్రము నుండి మండల మరియు గ్రామ స్తాయీ వరకు తీసుకెళ్ళి యువతను చైతన్య పరచాలని అన్నారని తెలిపారు. మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచు కొని యువత మెలగాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా యువజన క్రీడల అధికారి మహమ్మద్ సత్తా ర్, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా అధికారు లు ,పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో రగడ



**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున రైతుల సమస్యల కోసం ధర్నా నిర్వహించి నేడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిని ఆహ్వానించి పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన ఘనత మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం లో రఘువీరారెడ్డికే దక్కుతుందన్నారు.అధికారంలో లేకపోయినా మండలంలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోసి ముందుండి నడిపించిన వ్యక్తిని మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కూడా ఆహ్వానం లేకపోవడం చాలా బాధాకరమని రఘువీరా రెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సమావేశాన్ని రద్దుచేసి వికారాబాద్ నుండి తాండూర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.

# ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతతో నిర్మించాలి

## ఎంపీడీఓ పి.గ్యామా

**దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 26)ః**
బొంపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకై భూమి పూజలు గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను కాంట్రాక్టర్లు నాణ్యతతో నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ పి.గ్యామా తెలిపారు. గురువారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో పలువురి లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమి 'పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలను దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ఇంటిని నిర్మించి ఇచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో పేదలకు గుర్తించి వారికి ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన ప్రోసిడింగ్లను అందజేస్తూ కాంట్రాక్టర్తో నూతన గృహా నిర్మాణాన్ని నిర్మించి ఇచ్చేందుకు శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఎస్సీ క్యాటగిరి కింద రూ.6 లక్షలు. జనరల్ క్యాటగిరి కింది రూ.5 లక్షలతో 60 గజాల స్థలంలో అత్యాధునికంగా నూతన గృహాన్ని నిర్మించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మీన, ఫిల్డ్ అసిస్టెంట్ వెంకట్రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాకొండ అంతిరెడ్డి, గుడిసె రాములు, సాబేరబేగం, సంద యాదమ్మ, భీమయ్య, బ్యాగరి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నేతలు శేఖర్, బషీర్, ప్రభు, భాస్కర్, బాల్రాజ్, కుర్వరమేశ్, మహేశ్, కృష్ణయ్య, ఉదన్ రావుపల్లి యాదయ్య, ఇంతియాజ్ఖాన్, ఖలీంఖాన్, హైమద్, ఉవగుంట యాదయ్య, లబ్దిదారులు కుర్వ అంతమ్మ, చంద్రకంటి రవి, ఆశోక్, తదితరులు పాల్గొన్నారు.



# యువత డీట్‌లో నమోదు చేసుకోవాలి

**▸ కలెక్టర్ మనుదీప్ ▸ జిల్లాలో 8,443 ప్రైవేట్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి ▸ ఎంపిల్ నుంచి పీహెచ్‌డీ వరకు అర్హత కలిగిన వారికి అవకాశం**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 26):** ప్రైవేట్ రంగ ఉద్యోగాల కోసం అర్హులైన నిరుద్యోగులు డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కి లినేని మనుదీప్ చౌదరి సూచించారు. గురువారం ఆయన ఓ ప్రకటన విడుద ల చేశారు. నైపుణ్యం కలిగిన నిరక్షరాస్యులు నుంచి ఎంపిల్, పీహెచ్‌డీ వరకు విద్యార్హత ఉన్న యువతి, యువకులు ప్రైవేట్ రంగంలో పనిచేయాలనే ఆసక్తి ఉన్నవారు డీట్ యాప్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నమోదు చేసుకోవాల న్నారు. అన్ని సామాజిక వర్గాల యువతతో పాటు దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.

**ఉద్యోగాలు వివిధ రకాలుగా..** డీట్ ద్వారా జిల్లాలో మొత్తం 8,443 ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ మనుదీప్ తెలిపారు. అందులో ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్, వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయి. అర్హత మేరకు ఉద్యోగం పొందేందుకు ఈ ప్లాట్‌ఫామ్ ఉపయోగపడుతుందన్నారు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:** మరిన్ని వివరాల కోసం జిల్లా పరిశ్రమ శాఖ అధికారులను సంప్రదించవచ్చు. అలాగే 9281423575, 9281423576, 9281423577, 9281423578, 9281423579 నెంబర్లలో ఫోన్ చేయవచ్చు. అంతేకాక, www.deet.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని తెలిపారు.

**క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి - నమోదు తప్పనిసరి**
ఆసక్తి గల అభ్యర్థులు డీట్ యాప్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తక్షణమే నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేఖ విధానాలకు నిరసనగా

# జులై 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు

**ఘట్‌కేసర్ రూరల్,
మేజర్ న్యూస్ (జూన్ 26) :**
కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమ్మె తిరుగు బాటు బావుట ఎగురవేస్తుందని సిఐటియు జిల్లా నాయకులు చింతల యాదయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతం అమలు చేయాలని జులై 9న చేపట్టు దేశవ్యాప్త సమ్మె నోటీసులు గురువారం పోచారం మున్సిపాలిటీ కమిషన్ వీరారెడ్డికి సిఐటియు మండల కార్యదర్శి ఎన్. సబిత ఆధ్వర్యంలో అందించారు.

ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సుధీర్ఘ కాలం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు చట్టాలు తీసుకవచ్చి, కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతుందని గుర్తు చేశారు. సుప్రీం కోర్టు కార్మికుల కనీస వేతం 26,400/- ఇవ్వాలని తీర్పు ఇచ్చిన, పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీల లోని విలీన గ్రామల మున్సిపాలిటీ కార్మికుల వేతనాలు పెండింగ్ లో ఉండడంతో కార్మికుల జీవనం కష్టంగా మారుతుందని అన్నారు. ఈ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్మికుల కర్షకుల హక్కుల ప్రతిభింబించే విధంగా ఉంటుందని తెలిపారు. ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎన్. దాను, చంద్రమౌళి, దేవేందర్, ఎన్.చంద్రశేఖర్, జి.అశోక్, పి.ప్రవీణ్, మల్లేష్, గోపి, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 26): రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ లో ఏకకాల ంలో రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినందుకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాబు, స్థానిక నాయకులు భాస్కర్ రెడ్డి, పోశన్న, రంగరాములు, బుగ్గన, శ్రీనివాస్, మేకల రమేష్, చీపిరి రాఘవేందర్, అంజి, పండు, వార్ల బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత తెలంగాణే లక్ష్యం

## డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తామని ప్రతిన : శంషాబాద్ డీసీపీ రాజేష్






శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 26) : అంతర్జాతీయ మాదకద్రవ్య, రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శంషాబాద్ డీసీపీ ఆద్వర్యంలో ప్రజలకు చైతన్య పరుస్తు అవగాహనా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... డగ్స్ కు బానిసై యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మాదకద్రవ్య రహిత తెలంగాణ సమాజమే లక్ష్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మత్తు పానీయాలకు అలవాటై యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు డ్రగ్స్ రహిత కార్యక్రమాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని శంషాబాద్ డీసీపీ రాజేష్ తెలిపారు.

ఈ సందర్బంగా విద్యార్థుల చే మాదక ద్రవ్య రహిత సమాజం లో భాగస్వాములం అవుతామని డ్రగ్స్ రహిత జీవన శైలి ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు డ్రగ్స్ రహిత సమాజం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతీ పాఠశాల కళాశాల లో డ్రగ్స్ రహిత, అక్రమ రవాణా అవేర్ నెస్ కార్యక్రమలు కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ పోలీసులు డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు. ఈ వారం 21 నుంచి 26 వరకు అన్ని పాఠశాలలు




కళాశాలలో డ్రగ్స్ రహిత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక పోలీస్ డిపార్ట్మెంట్ కాకుండా ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు విద్యార్థులు యువత ఈ విషయంపై భాగస్వాములుగా ఉంటే డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేయగలుగుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, సీఐ నరేందర్ రెడ్డి, ఎస్ఐలు పోలీసు సిబ్బంది కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## ఎస్ సైదులు, మెడికల్ ఆఫీసర్ సుల్తానా



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 26): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్.ఐ సైదులు, మెడికల్ ఆఫీసర్ సుల్తానా తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని గురువారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, విద్యామయ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.



ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిలై జీవితాలను పాడుచేసుకోవద్దని అన్నారు. మత్తు పదార్థాల ద్వారా ఆరోగ్యంపై దుష్ప్రభావాలతో జీవితాలు నాశనంతో పాటు సమాజంలో మనతల్లిదండ్రులకు ఉన్న విలువలు పోగొట్టిన వారు అవుతారని సూచించారు. సైబర్ నేరాలు పోక్సో చట్టం బాల్య వివాహలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, అంగన్వాడీ సూపర్‌వైజర్ ఇందిర,సబిత, అంగన్వాడీ టీచర్లు యశోద,సుమతి, దీప,రాధిక, కల్పన, స్వాతి, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తును తరిమేద్దాం...

▶▶ మాదకద్రవ్యాలు వద్దు... జీవితం ముద్దు ▶▶ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బడంగ్ పేట్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 26): అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వీనీయోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్నిసమాజాన్ని పట్టి పీడిస్తున్న ప్రమాదకరమైన మహమ్మారి మత్తు ( డ్రగ్స్) అని మాదకద్రవ్యాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని బడంగ్ పేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్ అన్నారు. గురువారం నాడు మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఒక వారం రోజుల నుండి కళాశాలలో అవగాహన కార్యక్రమాలు యూనిట్ మహిళా సాధికారత కమిటీ తో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, ర్యాలీలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్ఞానేశ్వరి (జ్ఞాన కుమారి) హాజరయ్యారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ... ప్రతి ఒక్క యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. దీనివల్ల కుటుంబాలలో ఎన్నో ఇబ్బందులకు గురి అవుతారని ఆమె సందర్భంగా తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రాజకుమార్ మాట్లాడుతూ... విద్యార్థి దశ లో విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాన్ని దుర్లభం చేసుకోవద్దని అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్




వెంకటరెడ్డి, అధ్యాపకులు విద్యార్థులతో మాదక ద్రవ్య వ్యతిరేకతకు అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుకన్య, విద్యార్థి విద్యార్థులు అధ్యాపకులు కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం విజయవంతం చేయాలి

## – మండల ప్రత్యేకాధికారి గోపికృష్ణ



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 26): కేశంపేట మండలంలోని గ్రామాల్లో ఈ వర్షాకాల సీజన్ నిర్వహించే వన మహోత్సవ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజల సహకారంతో విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి గోపికృష్ణ సూచించారు. వన మహోత్సవంలో అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వాములను చేసి మొక్కలు నాటించాలని, ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. అధేవిధంగా పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య, తాసీల్దార్ ఆజం అలీ, పలు శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్య నిరోధకంపై విద్యార్థులకు అవగాహన




కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 26): కొత్తూర్ మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు గురువారం మాదకద్రవ్యాల నిరోదకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదకద్రవ్య నిరోధక దినోత్సవంను పురస్కరించుకొని మండల విద్యాధికారి ఆంగోత్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని వి విధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై కలిగించే దుష్పరిణామాలను ఎంఇఓ ఆంగోత్‌నాయక్ వివరించారు.అనంతరం నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు గోపాలకృష్ణ వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, శ్రీనివాస్ యాదవ్, నర్సింహ్మా, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి, గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, గూడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాన్ ఆర్నాల్డ్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.

# కార్మికులతో వెంకటేశ్వర హేచరీస్ చెలగాటం

## కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 26): కార్మికుల జీవితాలతో వెంకటేశ్వర హేచరీస్ యాజమాన్యం చెలగాట మాడుతుందని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామ పరిధిలో ఉన్న వెంకటేశ్వర హేచరీస్ ఎగ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాడుతుంటే యాజమాన్యం పట్టిం చుకోక పోవడం శోచ నీయమన్నారు. శాంతియుతంగా గత పది రోజులుగా పరిశ్రమ ముందు దర్నా నిర్వహిస్తున్న కార్మికులను భయభ్రాంతులకు గురిచేయడం సరైందికాదన్నారు. పరిశ్రమ యాజమాన్యం కార్మికులతో బానిసలుగా పనిచేయించుకుంటూ వారి హక్కులను హరిస్తుందని పేర్కొన్నారు. లాబాలే ధ్యేయంగా కార్మికుల సంక్షేమాన్ని పక్కన పెట్టి వెట్టిచాకిరీ చేయించుకోవడం తగదన్నారు. గత కొన్ని రోజులుగా కార్మికులు చేస్తున్న ఆందోళనలకు ప్రజాప్రతినిధులు స్పందిచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మికులతో చర్చలు జరిపి వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఇష్టంగా చదివితేనే లక్ష్యాల సాధన

## : అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూన్ 26):** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. గురువారం ఆమె శామీర్‌పేట్ మండలంలోని తూముకుంట, దేవరయాంజల్ గ్రామాల్లో పర్యటించి అక్కడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. తరగతులలో విద్యార్థులతో మాట్లాడి బోధనా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్కు పంపిణీ చేశారు. హాజరు వివరాలు అడిగి తెలుసుకు న్నారు. తరగతుల సమయంలో ఉపాధ్యాయులు బోధించే విషయాలను శ్రద్ధగా వినాలని, వాటిని సులభంగా అర్థం చేసుకునేలా చదవాలని సూచించారు.

**ప్రభుత్వ పాఠశాలలకు అన్ని వసతులు..**

ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. లెక్కలు చెప్తూ తానే స్వయంగా వారికి వివరణ ఇచ్చారు.

**అంగన్‌వాడీ పరిశీలన..**

అనంతరం ఆమె అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారుల హాజరు వివరాలు తెలుసుకున్నారు. వారికి అందుతున్న పౌష్టికాహార ంపై



ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువులపై, పాఠశాలలని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

విచారించి, సరఫరాలో ఎలాంటి లోపం ఉండకూడదని ఆదేశించారు. గర్భిణీలకు గడ్లు, పాలు, పోషకాహారం పౌష్టికంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు పంపించా లన్నారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న గదులను అంగన్‌వాడీ కేంద్రాలుగా ఉపయోగించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.

**నశముక్తి భారత్ ర్యాలీ**

పర్యటన అనంతరం నశముక్తి భారత్ ర్యాలీలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూముకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, డీఈఓ విజయకుమారి, మున్సిపల్ డీఈ సునీత, మేడ్చల్ సీడీపీఓ శారద, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా పని చేయాలి



కొడంగల్‌లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

- మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత
- కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 26) :** మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలని కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన, మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక నర్సింగ్, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు, పోలీసు సిబ్బందితో వినాయక చౌరస్తా నుంచి రెడ్డి బసిరెడ్డి గార్డెన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. యువత డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదయితే భవిష్యత్‌లో ఉద్యోగాలు లభించక, ఏ ఇతర దేశాలకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో జీవితం అంధకారమయం అవుతుందన్నారు. మత్తుకు బానిసై యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. యువత మంచి విద్యతో భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థలను వివరించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్, దౌల్తాబాద్, దుద్యాల ఎస్సైలు జీవీ.సత్యనారాయణ, రవిగౌడ్, యాదగిరి, పోలీసు సిబ్బంది, కళాశాలల ప్రిన్సిపాల్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 26):** ఆసుపత్రి స్థాయి పెంపు పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కొడంగల్ ప్రభుత్వాసుపత్రి స్థాయి పెంపు పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. అదే విధంగా ప్రస్తుతం ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది గురించి సూపరిండెంట్ చంద్రప్రియతో అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహించకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యులు సాకేత్, శివశంకర్, పూజ, శ్రావణి, సిబ్బంది మోహన్, గీత, సరిత ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న టీవీ వీపీ కమిషనర్ అజయ్‌కుమార్

# ముస్లిం మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



ఎస్ఎం.గౌసన్, మైనారిటీ నాయకుడు

కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 26): ముస్లిం మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీలకు కల్పించిన రిజర్వేషన్‌ల మాదిరిగా ముస్లిం మైనారిటీలకు ప్రభుత్వం రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించాలన్నారు. రిజర్వేషన్‌తో రాజకీయంగా సముచిత ప్రాధాన్యత దక్కుతుందన్నారు. రిజర్వేషన్‌లు లేని కారణంగా రాజకీయంగా ప్రాధాన్యత దక్కడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముస్లిం మైనారిటీలకు 11 శాతం రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మర్పల్లి మడలంను డ్రగ్స్ రయిత మండలంగా మార్చాలి




మాట్లాడుతున్న యస్.ఐ ఎంఇఓ

**మర్పల్లి మేజర్‌న్యూస్ (జూన్26)** యస్.ఐ గఫార్,ఎంఇఓ,అంజయ్య.మర్పల్లి మండలాన్ని డ్రగ్స్ రయిత మండలంగా తీర్చి దిద్దాలనీ మర్పల్లి యస్,ఐ గఫార్,మండల ఎంఇఓ అం.య్యలు పేర్కోన్నారు.మర్పల్లి మండలంలోని వివధ పాఠశాలల విద్యార్థుల చేత ర్యాలి నిర్వయించారు ఈసందర్భంగా వారు మాటాడుతూ మర్పల్లి మండలం మత్తు రయిత మండలంగా తీర్చి దిద్ది ఆదర్శంగా నిలుపాలనీ వారు సూచించారు. యువత అవగహాన లేక మత్తుకు భానిసలుగా మారి తమ నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారనీమత్తు ఆరోగ్యాలను కుంగ తీసి ప్రాణాల పైకి వస్తుందనీ మత్తుకు దూరంగా ఉండితమ జీవితంలో ముందుకు రావాలని వారు పిలుపు నిచ్చారు.యువత విద్య పట్ల వ్రద్ధ కనబరిచి ఉన్నత లక్షాలతో ముందుకు రావాలనీ వారు సూచించారు.తల్లి తండ్రులు ఎన్నో ఆశలతో తమను చదివిస్తుంటే చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నరనీ వారు తెలిపారు.ఈ ఆ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాద్యాయులు,విద్యార్థులు ,పోలీసులు పాల్గోన్నారు.

# సొంత ఖర్చులతో బోరింగ్ పంపు మరమ్మతులు

- ప్రధానోపాధ్యాయులు బాబు చంద్



**దోమ, మేజర్‌న్యూస్(జూన్26):** దోమ మండలపరిధిలోని ఐనాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బోరింగ్ పంపు గత కొన్ని సంవత్సరాల క్రితం పంపు పాడైపోవడంతో పాఠశాల లోని విద్యార్థులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గమనించిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు చంద్ తన స్వంత డబ్బులు 3000 రూపాయలతో బోరింగ్ పంపు మరమ్మతులు బాగుచేయడం జరింగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పుడే వారు ఏ ఇబ్బందులు లేకుండా బాగా చదువుతారని,విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తమ వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సత్యనారాయణ, నహిమొద్దీన్,మల్లేష్, శ్రీనివాస్,ప్రవీణ్ సింగ్ ,రవి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పైన చేత్త వెయ్యకుండా సొంత నిధులతో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 26) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్షాకోట్ ఎర్రకుంట కట్టపై ప్రతి రోజు విచ్చలవిడిగా చెత్తాచెదరాలు వెయ్యడాన్ని అరికట్టడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మాజీ డిప్యూటీ మేయర్ పుల్లపల్లి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రకంట ను కోట్లాది రూపాయల మున్సిపల్ నిధుల తో అభివృద్ధి చేయించినప్పటికీ. కొంతమంది తమ దుర్బుద్ధితో ఎర్రకుంట కట్టపైన చెత్తాచెదారాలను వేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చేసినప్పటికీ చెత్త కారణంగా ఆ ప్రాంతం దుర్వాసనలతో వికారంగా తయారైందని అన్నారు.కట్ట పైన చెత్తాచెదారాలను వేయకూడదని పలుమార్లు ప్రకటనల ద్వారా తెలిపిన వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో. సొంత నిధులు వేచించి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు షాపురం టింకు రెడ్డి తో కలిసి గురువారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించామని వ్యాఖ్యానించారు. ఇకనుండి ఎర్ర కుంట కట్ట పైన చెత్తాచెదారాలను వేస్తే సీసీ కెమెరాలు రికార్డు అవుతుందన్నారు. అట్టి వారిని గుర్తించి వారికి మున్సిపల్ ఆక్ట్ ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. .ఈ కార్యక్రమంలో శాంతి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి , కాలనీ అసోసియేషన్ సభ్యులు సురేష్ , జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న చేవెళ్లకు వ్యవసాయ శాఖ మంత్రి రాక



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 26) ఈనెల 28న చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో మెగా ఫాం ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హాజరవుతున్నారని, ఈకార్యక్రమం ఉదయం 10గంటలకు ఉంటుందని తెలంగాణ పొలూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి తెలిపారు. రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దు : మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు




మహేశ్వరం, మేజర్ న్యూస్ (జూన్ 26). యువత మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని యువత , తల్లిదండ్రులు జాగ్రత్త తవహించాలని మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు , ఎంఈఓ కస్న నాయక్ లు అన్నారు. మహేశ్వరం మండలంలోని మహాత్మ జ్యోతిభాపూలే బీసీ రెసిడెనియల్ స్కూల్ - జూనియర్ కాలేజ్ , తుక్కుగూడ బాయ్స్ హై స్కూల్ లో అంతరా? తీయ మాదక ద్రవ్యాలు వినియోగం అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన సదస్సు సిపిడిఓ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్న చాప కింద నీరులో పట్టణాల నుండి గ్రామాలకు పాకిందని వీటి ద్వారా యువత చిత్తు కావడంతో పాటు ఆర్థికంగా సామాజికంగా మరింత బలహీన పడిపోతారని రానున్న రోజుల్లో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడంతో పాటు ఆర్థికపరమైన బారాలతో కొట్టుమిట్టాడుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పిల్లల ముందు మత్తు పదార్థాల వినియోగించడం వల్ల వాటి కాకశితులై ఒత్తిడి తట్టుకోలేని సున్నిత మనస్కులు సరదాగా ప్రారంభించి వాటికి బానిసలుగా మారుతున్నారన్నారు. మత్తు పదార్థాలు సేవించే వారిలో ఆత్మహత్య ఆలోచనలు, శారీరక సమస్యలు మానసిక సమస్యలకు గురై నేరపూరిత ఆలోచనలకు దగ్గరవుతున్నారు అన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల వినియోగాన్ని దూరం చేసుకుని బంగారు భవితకు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంతి శ్రీ, ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, రమేష్ ఎస్సై మధుసూదన్ సూపర్వైజర్ విద్యావతి, శ్రీకాంత్ , భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి అంగన్వాడి టీచర్లు మంజుల ,వెంకటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 26) ఃచేవెళ్ల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశంను గురువారం చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. జిల్లాలో కొత్తగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధికి మెరుగైన సేవలందించాలని, మున్సిపల్‌ను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. మున్సిపల్ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో గుండాల సోసైటి చైర్మెన్ నక్క బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, సోసైటి డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యువజన మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు జగన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# శ్రీరామ కాలనీ అభివృద్ధికి చొరవ చూపండి

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి కాలనీ సమస్యలు వివరించిన బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 26):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, ప్రస్తుతం కొన్ని సమస్యలతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మేరకు గురువారం జల్ పల్లి మాజీ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, ఉస్కెమూరి నిరంజన్, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ రామ కాలనీ సమస్యలను వివరించారు. ముఖ్యంగా శ్రీరామ కాలనీలో స్మశాన వాటిక లేదని, కాలనీలో ఎవరైనా చనిపోతే దూర ప్రాంతాలకు వెళ్లి అంత్యక్రియలు చేయవలసిన పరిస్థితి కాలనీలో నెలకొన్నదని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కాలనీలో కమ్యూనిటీ హాల్, వీధులలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, వీటిని ఆసరాగా చేసుకొని కొంతమంది సొంత రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే కాలనీలో మహిళ సంఘాల అభివృద్ధి కోసం మహిళ మండలి భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పందించి త్వరలోనే కాలనీలో పర్యటించి, సమస్యలను పరిష్కరించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 26): కేశంపేట మండలం లేమామిడి పరిధిలోని తుర్కలపల్లిలో మృతి చెందిన దిద్దెల ప్రశాంత్ కుటుంబానికి మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ జడ్పిటిసి అందించిన సహాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్‌లు భాధిత కుటుంబానికి అందజేసి ఓదార్చారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### జిల్లా ఇంచార్జీ మాసాయిపేట యాదగిరి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 26):జూలై 7 నిర్వహించే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకులను ఘనంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట్ యాదగిరి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఎంఎస్‌పీ మండల అధ్యక్షులు గానుగుపేట జంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు రావుగల్ల మాదిగ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... జూలై 7 నాటికి ప్రతి గ్రామంలో జెండా దిమ్మెల నిర్మాణాలను చేపటాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెపల్లి కృష్ణ, కె.కృష్ణ, యాదగిరి, నాని,చెన్నయ్య, కొమ్మగల్ల ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూతనందించిన బాల్య మిత్రులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 26) పట్టణానికి చెందిన నారమోని మల్లేష్ యాదవ్ ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం, చెరుకూరు గేటు సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు, మృతుడి కుటుంబా పరిస్థితి తెలుసుకున్న చిన్నతనం నుండి కలిసి చదువుకున్న బాల్య మిత్రులు గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, ప్రమాదంలో మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి స్నేహితుల ఆధ్వర్యంలో లక్ష రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బాల్యమిత్రుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని వారు హామీ ఇచ్చార ,ఆర్థిక సహాయం అందజేసిన బాల్య మిత్రులు ఎర్రవోలు శ్రీనివాస్, సురేష్ గౌడ్, కృష్ణ యాదవ్, నరేందర్ గౌడ్, చిట్టిమల్ల చెన్నకేశవులు, వెంకటేష్, వసుపుల రంజిత్,అజీమ్, నాగేందర్ , నవీన్ ,చెన్నకేశవులు, శ్రీశైలం, వెంకటేష్, శేఖర్, కృష్ణ ,మణిపాల్ నాయక్, అజార్ ,ప్రకాష్ ,శ్యాంసుందర్ ,శ్రీనాథ్ ,అల్లాజీ , బాల్ రాజ్ ,దశరథం వెంకటేష్, అందరూ కలిసి సహాయం అందించి ఆసరాగా నిలిచారు.

# యువతను చిదిమేస్తున్న మత్తు

▸ సమాజ మార్పులో యువతదే కీలకం ▸ కోట్ పల్లి ఎస్ఐ శైలజ



కోటపల్లి పాఠశాలలో మత్తుపై యువతకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**కోట్ పల్లి మేజర్ న్యూస్ (జూన్ 26):** కోట్ పల్లి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి చంద్రప్ప ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు మత్తు పదార్థాలు లైంగిక దాడులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ శైలజ పాఠశాల నుండి విద్యార్థులతో కలిసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ పల్లి ఎస్ఐ శైలజ మాట్లాడుతూ...... సరదా కోసం మొదలైన అలవాటు మత్తులోకి నెడుతుందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత ఇప్పుడు నిషా కోసం గంజాయి , మాదకద్రవ్యాల బారిన పడి మత్తుకు బానిసలు అవుతున్నారని అన్నారు. సమాజంలోనీ మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో యువత భాగ్యస్వామ్యం కావాలినై అన్నారు. గాంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వాల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాల కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ట భావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలకు బానిసయ్యారని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చున్నారు. ఎవరైనా చెడు వ్యసనాలకు మారినట్లయితే తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908, డయల్ 100 కానీ మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని అన్నారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి , డ్రగ్స్ వంటి అమ్ముతున్న వారిపై నమోదు చేస్తాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన , సరఫరా చేసిన , సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల ఉపాధ్యాయులతో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకం పై పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మేము డ్రగ్స్ తీసుకోము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి వారికి వివరిస్తాం అని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల జోలికి విద్యార్థులు వెళ్ళవద్దు

▸ యువతి యువకులకు భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని విద్యార్థులకు సూచించారు.
▸ నవాబుపేట్ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మారక ద్రవ్యాలపైన అవగాహన సదస్సు
▸ నవాబుపేట్ ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్



**నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (జూన్ 26)**: నవాబుపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ వారోత్సవాలో కార్యక్రమం నిర్వహించారు. ఈ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు జీవితం నిర్మించుకోవాలని అన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు విద్యార్థులు చైతన్యవంతం చేసిందే కే అవగాహన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గంజాయి డ్రగ్స్ విక్రయం. సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ సి నారాయణ రెడ్డి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలి అన్నారు. విద్యార్థులు, యువత సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు తరగతులతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండాలని,డ్రగ్స్ కువ్యతిరేకంగా చురుకుగా డ్రగ్స్‌పై కఠిన చర్యలుతీసుకొంటున్నారు. ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారు.అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...రోజులపాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని, డ్రగ్స్ పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100 కు ఫోన్ చేయాలని ,డ్రగ్స్ వల్ల కుటుంబాలే నాశనం అవుతాయని అన్నారు.వికారాబాద్ జిల్లాలో డ్రగ్స్ ద్రవ్యాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని,డ్రగ్స్ వాడడం చట్టరీత్య నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దనికోరారు.ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది. పాలొగొన్నారు.

# నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ...**

పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 26). అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పరిగి మునిసిపల్ పరిధిలోని పలు కాలనీలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పరిగి నియోజకవర్గంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు. ప్రతి నిరుపేద ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఆత్మగౌరవంతో ఉంటారని తెలియజేశారు. పరిగి నియోజకవర్గంలో ఇల్లు లేని కుటుంబం లేకుండా చేయడమే రామ్మోహన్ రెడ్డి లక్ష్యమని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించిన



ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి మరియు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయ్యూబ్, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్లు కుడుముల యాదయ్య, కుర్వ నరేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న నరసింహులు, గణేమోని శ్రీనివాస్, నజీర్, ఎజాజ్, హరి చందర్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎర్రగడ్డ పల్లి జగన్, రామకృష్ణారెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

# నోడల్ ఆఫీసర్ ఎన్. శంకర్‌కు సన్మానం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 26): ప్రభుత్వ జూనియర్ కళాశాల తాండూర్ లో అడ్మిషన్స్, ఉత్తమ ఫలితాల సాధన తో పాటు అన్ని రంగాల్లో విద్యాభివృద్ధికి కృషి చేసినందుకు గాను విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా ప్రిన్సిపాల్ అండ్ నోడల్ ఆఫీసర్ ఎన్. శంకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యా శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య, రీజినల్ జాయింట్ డైరెక్టర్ జయప్రదా బాయి ఉన్నారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**పిఎస్‌సిఎస్ వైస్ చైర్మెన్ అజయ్ ప్రసాద్‌కి శుభాకాంక్షలు వెలువ**



**బషీరాబాద్ మేజర్ న్యూస్ జూన్ 26):**
బషీరాబాద్ మండల పరిధిలోని గుర్రాల అనంతమ్మ గార్డెన్లో నావంద్గీ సహకార సంఘం వైస్ చైర్మన్ అజ య్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గుర్రాల అనంతమ్మ ఫంక్షన్ హాల్‌లో తన అభిమానుల మధ్యల ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్బిఎల్ సీఈవో బియ్యని శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, హాజరయ్యారు, రాజకీయ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు పలు పార్టీల నాయకులు హాజరై పూల బొక్కెనలు అందించి కేక్ కట్ చేసి పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు సింగాపూర్ సిటి ఐటి పార్కు, ప్రతాప్ సింగారం ఏజిఎల్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ అంతరాయం

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూన్ 26):** విద్యుత్ నిర్వాహణ పనులతో ఏర్పాడు విద్యుత్ అంతరాయాని సంబంధిత ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఏఈ వి. ప్రదీప్ కుమార్ కోరారు. సింగాపూర్ టౌన్ షిప్ సబ్ స్టేషన్ ఐటి పార్క్ ఫీడర్ పరిధిలో ఇన్ఫోసిస్ హెూటల్స్, ఏవి కన్స్ట్రక్షన్స్ ప్రాంతం, ఏఎస్ బిఎల్ రాంపల్లి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహనం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, ప్రతాప్ సింగారం సబ్ స్టేషన్ ప్రతాప్ సింగారం ఏజిఎల్ ఫీడర్ పరిధిలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, సాదాతల్లిగూడ, సుప్రభాత్ 4, వైభవ్ గార్డెన్, వైభవ్ గ్రీన్ హెూమ్స్, వెంకట సాయి ప్రేమ్ నగర్, వినాయక నగర్, రాన బేకర్ ఎక్స్ రోడ్డు, జేఆర్ఎస్ స్కూల్ ప్రాంతాలలో మధ్యాహనం 2:30 గంటల నుండి 5:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దీనికి సంబంధిత ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

---




**నవాబుపేట మేజర్ న్యూస్ (జూన్ 26):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరగడంతో వర్షాకాలం కావడంతో పాములు తేళ్లకు ఆవాసంగా మారి విషపురుగులు నుండి మరియు దోమలు నుండి విద్యార్థులకు అనారోగ్యపరమైన సమస్యలు తలెత్తకుండా, మంచి మనుసు తో పుల్ మామిడి గ్రామానికి చెందిన రత్నముల్లా రవీందర్ రెడ్డి(R.R.R) గత ఆరు నెలల క్రితం కూడా అదే పాఠశాలకు చెందిన విద్యార్థులపై ఎలుకలు కలవడంతో అప్పుడు కూడా తన సొంత నిధులతో జెసిబి సహాయంతో పాఠశాల ప్రాంగణం మొత్తం శుభ్రం చేయించడం జరిగింది. పాఠశాల సమస్యను పరిష్కరించినందుకు గాను (250) మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ అందరూ R.R.R గారికి రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేయడం జరిగింది.అదే విదేంగా మండల ప్రజలు కూడ రవీందర్ రెడ్డి ని అభినందనలు తెలిపారు.

# తాండూరులోనే కొడంగల్ మెడికల్ కాలేజీ...

- ప్రభుత్వఅస్పత్రుల్లో మౌలిక సదుపాయాలకు కృషి
- మూడు నెలల్లో తరగతులు ప్రారంభం
- రాష్ట్ర వైద్య విధానపరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ వెల్లడి



నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల..

తాండూరు మేజర్ న్యూస్ :(జూన్ 26) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యా, వృత్తి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముందుకు సాగుతుంది అని, ఇందులో భాగంగానే అధిక నిధులు కేటాహిస్తూ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు అన్నీ చర్యలు తీసుకుంటుంది అని రాష్ట్ర వైద్య విధానపరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వఅస్పత్రి. మాత శిసు అస్పత్రితో పాటు నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాలను గురువారం నాడు పలువురు డాక్టర్స్, తదితరులతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్‌లో ఏర్పాటు చేయబోతున్న మెడికల్ కళాశాల ను తాండూరులో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు ఆలోచనలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇక్కడి ప్రభుత్వఅస్పత్రి, మాత శిశు అస్పత్రి ల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు రెండు అస్పత్రులను తనిఖీలు చేసి తీరు తెన్నులు తెలుసుకున్నారు ఇక్కడ నిర్మాణం అవుతున్న నర్సింగ్ కళాశాల ఎన్ని రోజుల్లో పూర్తి అవుతుంది అని ఇంజనీరింగ్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు కొత్త భవనాన్ని మూడు నెలల్లో పూర్తి చేసి యాభై మందితో మెడికల్ కళాశాలను ప్రారంభం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడి అస్పత్రుల్లో, నర్సింగ్ కాలేజీలో, మౌలిక సదుపాయాలు ఏర్పాటు, కోసం తీరు తెన్నులు తెలుసుకునేందుకు వీజీట్ చేసినట్లు చెప్పారు అన్నీ వివరాలతో కూడి ప్రభుత్వం కు నివేదిక ఇస్తాము అని అన్నారు. కమిషనర్ వెంట పలువురు అధికారులు, డాక్టర్స్, తదితరులు ఉన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 26)** : తెలంగాణలో ఆషాడమాస బోనాల సందడి మొదలైంది. గురువారం మొదటి రోజు గోల్కండ జగదాంభిక అమ్మవారి తొలి బోనం ఉత్సవాల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. బోనాల పండుగను శాంతియుతంగా, కులమతాలకతీతంగా జరుపుకోవాలని సూచించారు.తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల పండుగకు ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## యాలాల్ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల
# సైన్స్ టీచర్ ఖాసీంబీపై సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలి

- దళిత,మైనార్టీ,ప్రజా సంఘాల డిమాండ్
- మండల విద్యాధికారి రమేష్‌కు వినతిపత్రం అందజేశారు



మండల విద్యాధికారి రమేష్‌కు వినతిపత్రం ఇస్తున్న దళిత,మైనార్టీ,ప్రజా సంఘాలు

యాలాల మండల మేజర్ న్యూస్ :(జూన్ 26) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పలువురు దళిత,విద్యార్థి, కార్మిక సంఘాల ప్రతినిధులు కలిసి మండల విద్యాధికారి ఎంఈఓ రమేష్ కు వినతిపత్రం అందజేశారు.జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ టీచర్ ఖాసీంబీపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.నాయకులు మాట్లాడుతూ....
ఖాసీంబీ తరగతిలో భాగంగా పాఠ్యాంశానికి అనుగుణంగా విద్యార్థులకు గొర్రె మెదడు ప్రాక్టికల్‌గా చూపించిన సందర్భంగా,వాస్తవాలను నిర్ధారించకుండా ఆమెపై చట్ట, రాజ్యాంగ విరుద్ధంగా అన్యాయంగా సస్పెండ్ చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది సరైన విధానం కాదని పేర్కొన్నారు. పాఠ్యాంశానికి అనుగుణంగా బోధించడమే జరిగిందని వారు స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో దళిత, మైనార్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుతున్న నేపథ్యంలో,ఇలాంటి చర్యలు విద్యా హక్కులను అణచివేసే విధంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు.ప్రభుత్వం, డీఈవో కలెక్టర్ తక్షణం స్పందించి ఖాసీంబీపై విధించిన సస్పెన్షన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ వాహబ్ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు. ఉపాధ్యక్షులు జిలాని అడ్వకేట్.ఉప్పలి మల్కయ్య కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తూరు చంద్రప్ప ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మడి రత్నం కేవీన్ పి ఎస్ జిల్లా నాయకులు పి. శ్రీనివాస్ పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సమీయొద్దీన్‌వాజిద్ ఉపాధ్యక్షులు,తాండూర్ పట్టణ అధ్యక్షులు సాదిక్, సయ్యద్ సిరాజ్,రఘుపతి పూలె సంఘం నియోజకవర్గ అధ్యక్షులు హమ్మద్ మైనార్టీ హక్కుల సమితి యాలాల అధ్యక్షులు అక్బర్ బాబా,ముస్తఫా,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలి
## – కేశంపేట సిఐ నరహరి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 26): మనుషుల ప్రాణాలకు హాని చేసే డ్రగ్స్, గంజాయి పలు రకాల మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని కేశంపేట సిఐ నరహరి అన్నారు. మండలంలోని కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం అంతజర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్బంగా సిఐ ఆధ్వర్యంలో పోలీసులు మత్తు పదార్థాలపై అవగాహన, గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు సరఫరా చేసే వ్యక్తులను పట్టుకుని పోలీసులకు అప్పగించాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను సిఐ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్‌కుమార్, కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# క్యాథలిక్ రెడ్డిసంఘం రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ

### రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చి గోపు బాల్‌రెడ్డి దంపతులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి సంఘం నాయకులు : మాడ్గుల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి



రెడ్డిసంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాల్‌రెడ్డి దంపతులను సత్కరిస్తున్న మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 26): ప్రముఖ సంఘ సేవకులు, క్యాథలిక్ రెడ్డిసంఘం రాష్ట్ర అధ్యక్షులు, ´గోపు బాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం అట్టాహసంగా నిర్వహించడం జరిగిందని మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. హైద్రాబాద్‌లోని ఓ ఫాంహౌజ్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్యాథలిక్ రెడ్డి సంఘం నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాల్‌రెడ్డి వెలంగిని దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోజిరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ క్యాథలిక్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గోపు బాల్‌రెడ్డి కరోనా కష్ట కాలంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలకు సొంత నిధులతో నిత్యావసరాలు, కోవిడ్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా క్యాథలిక్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బాల్‌రెడ్డి పేదల అభ్యున్నతికి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జోజిరెడ్డి వివరించారు. 59సంవత్సరాలు పూర్తిచేసుకొని 60వ సంవత్సరంలోకి అడుగిడుతున్న బాల్‌రెడ్డి రాబోవు రోజుల్లో పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆనందమయ జీవనం సాగించాలని జోజిరెడ్డి ఆకాంక్షించారు. బాల్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారిలో క్యాథలిక్ రెడ్డి సంఘం నాయకులు గోపు శశిరెడ్డి, మారంరెడ్డి మైఖెల్‌రెడ్డి, గాలె బాల్‌రాజ్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, రెడ్డిసంఘం సభ్యులు, వివిధ ప్రాంతాల చర్చి ఫాదర్లు పాల్గొన్నారని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు వివరించారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను.
వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ,
గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# కేశవరం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా మర్యాల రమేష్ గుప్తా...

- ముఖ్య అతిథిగా తోటకూర వజ్రేష్ యాదవ్.
- ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం...



కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్

శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్26)బీ మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి పురపాలక సంఘం కేశవరం గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం గురువారం ఘనంగా జరిగింది.

ఆలయ చైర్మన్ గా మర్యాల రమేష్ గుప్తా, కమిటీ సభ్యులుగా ముద్రగణం రాజ్ కుమార్, కొంపల్లి ప్రవీణ్ కుమార్, కాసుల వెంకటేష్, ధీరావత్ శంకర్, ఆలయ అర్చకులు నందగిరి ఉపేందర్ రావు లను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్ ప్రమాణస్వీకారం చేయించారు.

ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, టి పి సి సి ప్రధాన కార్యదర్శి పిసరి మహిపాల్ రెడ్డి హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రమేష్ గుప్తా, కమిటీ సభ్యులు మాట్లాడుతూ......

గ్రామ ప్రజల సహకారంతో దేవస్థానం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, రాష్ట్రహజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దీన్, ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదె రమేష్ గుప్తా, నాయకులు గోనె మహేందర్ రెడ్డి,గోనె హనుమంతు రెడ్డి, మంద శ్రీనివాస్ రెడ్డి, విశ్వేశ్ గుప్తా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్లను వెంటనే జారీ చేయండి

- పెండింగ్ దరఖాస్తులపై అధికారులు స్పందించాలి అదనపు కలెక్టర్ విజ్ఞప్తి
- తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన విజయేందర్ రెడ్డి
- ప్రభుత్వ భూముల వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్



తహశీల్దార్ కార్యాలయంను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 26):
మీసేవా ద్వారా వచ్చిన సర్టిఫికెట్ల దరఖాస్తులపై వెంటనే స్పందించి, సమయపాలనతో సర్టిఫికెట్లు జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కుత్బుల్లాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కులం, ఆదాయం, లోకల్ వంటి సర్టిఫికెట్ల దరఖాస్తులు, రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశిత కాలవ్యవధిలోనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

### పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దుపై ఉద్యమ కార్యాచరణకు యూనియన్ కసరత్తు




టిఎన్జీవో'స్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న . .రవి ప్రకాష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 26):
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం ఉదయం నాంపల్లి టీఎన్జీవో"స్ భవన్‌లో యూనియన్ అధ్యక్షుడు మారం జగదీష్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పీఆర్సీ అమలు, పెండింగ్ డిమాండ్లు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు కోసం ఉద్యమ కార్యాచరణ, కేంద్ర సంఘంలోని ఖాళీల భర్తీ, సభ్యత్వ సంస్థాగత ఆర్థిక బాధ్యతలు, జిల్లాల వారీగా ఉన్న టీఎన్ జీవో'స్ భవనాల డాక్యుమెంటేషన్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు, ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బి. రవి ప్రకాష్ మాట్లాడుతూ... "ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం గట్టి నిర్ణయాలు తీసుకోవాలి. పీఆర్సీ అమలులో జాప్యం, సిపిఎస్ తొలగింపుపై ప్రభుత్వానికి స్పష్టత లేదు. ఖాళీల భర్తీ కూడా వాయిదాపడుతోంది" అని తెలిపారు. మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టు మంజూరుపై కూడా ఆయన ప్రస్తావించారు. హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు డైట్ మెనూ సమీక్ష అవసరమని తెలిపారు. ఉద్యోగుల హక్కుల కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో కోఆప్షన్ పద్ధతిలో రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన ముత్యాల సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భరత్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు...

### డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్26)
అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. మూడు చింతలపల్లి పురపాలక సంఘం జగన్ గూడ గ్రామంలో గురువారం మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్ రెడ్డి, శామీర్ పేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, రామిడి శశిధర్ రెడ్డి, ఎండి యూసుఫ్, శ్రీనివాస్, శశికళ, వీరారెడ్డి, రవీందర్ జాఫర్, బిక్షపతి, జస్వంత్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో విద్యార్థుల భవిష్యత్తును చిత్తు చేసుకోవద్దు...

- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి
- డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా విద్యార్థుల ర్యాలీ

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 26**
మత్తు పదార్థాలతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు చిత్తు కావొద్దని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మత్తు పదార్థాల రహిత నినాదమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా మారక ద్రవ్యాల వ్యతిరేక, నిర్మూలనా అవగాహణ వారోత్సవాల ముగింపులో భాగంగా గురువారం మేడిపల్లి పోలీస్ ల ఆధ్వర్యంలో నల్లమల్లా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, స్కూల్ విధ్యార్థినీ విధ్యార్థులతో కొర్రెముల చౌరస్తా నుండి వరంగల్ జాతీయ రహదారి మీదుగా దివ్యానగర్ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించారు.అనంతరం మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ..డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని, మత్తు పదార్థాల జోలికి విధ్యార్థులు వెల్లకూడదని.డ్రగ్ రహిత సమాజంకోసం ప్రతిఒక్కరూ బాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం విధ్యార్థిని విధ్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజంకోసం ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్, అమ్ముతున్న, సేవిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాల న్నారు. ఈ కార్యక్రమంలో డీఐ బాలస్వామి, ఎస్ఐలు కృష్ణయ్య, ఉదయ్ భాస్కర్, శివకుమార్,నర్సింగరావు, వీరబాబు పోలీస్ సిబ్బంది, నల్లమల్లా రెడ్డి కాలేజ్ డైరెక్టర్ దివ్య, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






మారక ద్రవ్యాల నిర్మూలకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేస్తున్న నల్లమల్లా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విధ్యార్థులు

# ప్రెస్ క్లబ్‌కు అన్ని విధాల సహకరిస్తా......

### టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట, మేజర్ న్యూస్(జూన్26)**
ఉమ్మడి శామీర్ పేట ప్రింట్ మీడియా కమిటీకి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.గురువారం మూడు చింతలపల్లి పురపాలక సంఘం కేశవరంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఇటీవలనే నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....

పత్రిక రంగంలో విధులు నిర్వహిస్తున్న ఇండ్లు లేని సొంత స్థలం ఉన్న విలేకరులు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య – నియోజకవర్గం ఇంచార్జీ భీంభరత్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 26) ః ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంఈవో పురన్‌దాస్, దాత ఎలిగేటి శ్రీకాంత్‌రెడ్డితో కలిసి పుస్తకాలు, స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు మధ్యాహ్న భోజనం, రాగిజావా అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం కూడా ఎంతో అవసరమని చెప్పారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షులు పెంటారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, గోపాల్, రాజశేఖర్, నాయకులు రాజేందర్‌రెడ్డి, రాఘువేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అనసూయ, రాంచెంద్రయ్య, మోహన్, గ్రామ కార్యదర్శి శేఖర్ తదితరులు ఉన్నారు.

## తుర్కయంజాల్‌లోది హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మహాజన సభ సమావేశం






తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 26) : తుర్కయంజాల్ లోని తులిప్స్ గ్రాండ్ హెూటల్ లో గురువారం డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన ది హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ బ్యాంకు పరిపాలన నివేదిక, బ్యాంకు యొక్క జమ, ఖర్చు, లాభనష్టాలు మరియు ఆస్తులు అప్పుల వివరాలు మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎస్.రవీందర్ గౌడ్, సీఈఓ భాస్కర సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు పి.అంజిరెడ్డి,డి.చంద్రశేఖర్, బి.సతీష్, ఎం.బాల్ రెడ్డి, పి.రామ్ రెడ్డి, పి.లక్ష్మారెడ్డి, కె.శ్యాంసుందర్ రెడ్డి, జి.సైదా, పీ.జీ.వి రాణి, ప్రొఫెషనల్ డైరెక్టరు వి.గిరిధర్, వివిధ మండల సొసైటీ చైర్మన్ లు, డీసీసీబీ బ్యాంక్ జి.ఎంలు ప్రభాకర్ రెడ్డి, ఫణి శ్రీ రాం, డి.జి.ఎంలు నాగంజలి, కిరణ్ కుమార్, సతీష్ రెడ్డి, ఎ.జి.ఎంలు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ మండల మహాసభలను విజయవంతం చేయాలి

### మండల కార్యదర్శి కొమ్మగల్ల రాజు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 26): కందుకూరు మండల భారత కమ్యూనిస్టు పార్టీ 12 వ మండల సభలను విజయవంతం చేయాలని కార్యదర్శి కొమ్మగల్ల రాజు పిలుపు నిచ్చారు. ఎస్‌వీజే కన్వెన్షన్ హాల్లో నిర్వహించే సభకు ముఖ్యఅతిథులుగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర కార్యవర్గసభ్యులు రవీంద్ర చారీ, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి దత్తు నాయక్, మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య,పి.దేవేందర్ గౌడ్, పాల్గొంటున్నట్లు తెలిపారు. సభకు ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్థిక సహాయం అందించిన యువజన సంఘం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 26): ఇటీవల ఆకారణంగా మరణించిన యువకుని కుటుంబానికి యువజన సంఘం ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని కొత్తూర్‌లో దోర్నాల సురేష్ ఇటీవల అకారణంగా మృతి చెందాడు. గ్రామంలో ప్రగతి యువజన సంఘం సభ్యులు గురువారం 15 వేల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు దయ్యాల హరీష్, సభ్యులు కర్నాటి బాబుగౌడ్, కాటం కృష్ణయ్య, దయ్యాల శ్రీకాంత్, పల్లె సతీష్, కర్నాటి రాజేష్, మీగడ శివప్రసాద్,పగిడిపాల కుమార్, చదువుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

హయత్ నగర్, మేజర్ న్యూస్: మాదకద్రవ్యాల నియంత్రణపై హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజీలో హయత్ నగర్ కు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసులు, కళాశాల సిబ్బంది, సిడిపిఓ బృందం విద్యార్థులకు యాంటీ డ్రగ్ పై అవేర్నెస్ కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

## దుకాణ సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : మార్కెట్ చైర్మన్ గీత నరసింహ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 26) పట్టణంలోని వ్యవ సాయం మార్కెట్ యార్డులో నిర్మించిన దుకాణ సముదాయా ప్రారంభోత్సవ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని గీతా నరసింహ కోరారు. గురువారం వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆమె మాట్లాడుతూ.రూ.65 లక్షలు వెచ్చించి ఎనిమిది దుకాణాలు నిర్మించామని ఆమె పేర్కొన్నారు. నేడు ప్రారంభించబోయే దుకాణ సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు చెప్పారు .కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్ ఆవరణలో సీసీ రోడ్ల నిర్మాణం,రైతులకు వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించినట్లు ఆమె చెప్పారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక పంపిణీ ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 26) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిరుపేద లబ్ధిదారులకు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ ఆదేశానుసారం ఉచితంగా ఇసుక పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆమనగల్లు ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. గురువారం మండలంలోని మంగళపల్లి గ్రామ సమీపంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఆమె ఇసుక వాగును పరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించినట్లు ఆమె వివరించారు. గ్రామ సమీపంలో నిర్మిస్తున్న వంతెనను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ,పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 26): మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్లస్టర్ 2 అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో అల్మాస్గూడలో స్వర్గీయ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ సంఘసంస్కర్త ఆయన కలలు కన్నా ఏక్ బారత్ శ్రేష్ట భారత్ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, సిహెచ్ మధుసూదన్ రెడ్డి, నరేంద్ర చారి, లక్ష్మీనారాయణ, ఆర్ మహేందర్ రెడ్డి, రాజేష్, రాంబాబు, రఘు, శివరాం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 26):మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ 11 కెవి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల 30 నుండి ఐదు గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏ ఈ ఆపరేషన్ లెనిన్ నగర్ ఎన్.రవికుమార్ తెలిపారు. బడంగ్ పేట్ 11 కెవి ఫీడర్ పరిధిలో భీష్మ నగర్, షిరిడి ఎంక్లేవ్, గంగారెడ్డి కాలనీ, సాయి గోకుల్, సాయి నగర్, రైతు బజార్, లెనిన్ నగర్, హుడా కాలనీ, చింతల్ కుంట, లెనిన్ నగర్ పాత విలేజి లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఎన్ రవికుమార్ కోరారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్సై శిరీష




చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 26) ఃయువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై శిరీష అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం చేవెళ్లలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని దేశాన్ని సాధించేందుకు యువత కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ కాంచనలత, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, అధ్యాపకులు రమేష్, శ్రీనివాస్, బుచ్చయ్య, అంగన్‌వాడీ టీచర్ ఉమరాణి, డైరెక్టర్ ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## మంగళాభట్ నాట్య సేవలు అజరామరం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26 : కథక్ నాట్యంలో జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ నాట్య గురు, నర్తకీమణి మంగళాభట్ అని ప్రముఖులు కొనియాడారు. ఆమె సేవలు చిరస్మరణీయం, అజరామరం అని స్మరించుకున్నారు. గురువారం హెూటల్ గ్రీన్ పార్క్ లో ఆకృతి కథక్ కళాకేంద్రం వ్యవస్థాపకురాలు మంగళాభట్ సంస్మరణ, సమారాధన కార్యక్రమం జరిగింది. విచార వదనాలతో ఆమె స్నేహితులు, శిష్యులు పాల్గొని ఆమె జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ సీనియర్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జి.కిషన్ రావు మాట్లాడుతూ.. ఎంతో అంకితభావంతో కథక్ లో విశేష ప్రయోగాలు చేసిన మంగళాభట్ అకాల మరణం తీరనిలోటని నివాళులు అర్పించారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు డా.అలేఖ్య పుంజాల మాట్లాడుతూ. . మంగళాభట్ సున్నిత మనస్కురాలు అని, నాట్యమే శ్వాసగా చివరి వరకు జీవించారని, ఒక మంచి స్నేహితురాలిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మొదటివిడతలో... శ్రీకారం



**యాలాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం ▸▸ యాలాల్ అగ్గనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు**

**యాలాల్ మేజర్ న్యూస్ :(జూన్26)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అగ్గనూర్ యాలాల మండల కేంద్రంలో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో పుష్పలీల, ఎంపిఓ యాదయ్య,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి,వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన అనంతరం స్థానిక నాయకులు స్థానికులతో ముచ్చటించారు. మొదటి లబ్ధిదారుగా ఎంపికైన మహిళకు ఇంటి స్థలం ప్రాంగణంలో ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానికులలో హర్షాతిరేకాలు నింపింది. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా మాట్లాడుతూ...అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు నిర్మాణ సహాయంతో గృహ వసతి కల్పించడం. సామాజిక న్యాయం,సౌకర్యవంతమైన నివాసాల కల నెరవేర్చే దిశగా ముందడుగు పడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధునికత నివాస భద్రతకు మార్గం నేడు సుగమం అయిందన్నారు. గ్రామస్థులు పథకం ప్రారంభంతో హర్షం వ్యక్తం చేశారు. పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

# ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే...

- రైతాంగ అభ్యున్నతి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి
- కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 26):** అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి,సీఎం రేవంత్‌రెడ్డికి దక్కిందని కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట 2లక్షల లోపు రుణమాఫీ అయిన రైతుల లిస్ట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రైతులను రాజులుగా చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అందుకు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ముజాహిద్ పూర్ రెవెన్యూ పరిధిలో దాదాపుగా 9వందల మంది రైతులకు 2లక్షల లోపు రుణమాఫీ కావడం జరిగిందని, 14 కోట్ల రూపాయలు రైతులు ఖాతాలో వేసిన సిఎం రేవంత్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి లకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చంద్ర భూపాల్, ఎఈఓ సాయి తేజ, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణయ్య, సర్దార్, సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల జాతరకు మౌలిక వసతులు కల్పించాలి

### మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌కు వినతి



స్పెషల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్

**శామీర్ పేట్,మేజర్ న్యూస్ ( జూన్ 26):**

మూడు చింతలపల్లి పురపాలక సంఘం ఉద్దెమర్రి గ్రామంలో బోనాల పండగకు కనీస మౌళిక వసతులు కల్పించాలని మూడుచింతలపల్లి పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వర్రావుకు మాజీ సర్పంచ్ దోసకాయలు వెంకటేష్ గురువారం వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్బంగా మాజి సర్పంచ్ దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ.... ఉద్దెమర్రి వార్డు కార్యాలయంలో వచ్చే నెల 13న బోనాల జాతర పండగ ఉన్నందున గ్రామంలోని అన్ని వార్డుల్లో వీధి దీపాలు, రోడ్డు వసతి కల్పించాలని అన్నారు. జాతర సందర్భంగా పలు ఆలయాల వద్ద పారిశుద్య సేవలు చేపట్టాలని ప్రత్యేకాధికారిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, శోభారాణి, మోహన్ సింగ్,గ్రామ మాజీ సర్పంచ్ పట్ట బాల్ నర్సింహా,ప్రవీణ్ యాదవ్, ఏటావాలి లక్ష్మయ్య,తదితరులు ఉన్నారు.

## పేదల అభ్యున్నతికి కృషి...

◆ కమిషనర్ వెంకట గోపాల్ ◆ ఆర్టీఏ భీమిడి జైపాల్ రెడ్డి



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి

**శామీర్ పేట, మేజర్ న్యూస్(జూన్26)**

పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. గురువారం తూముకుంట పురపాలక సంఘం పరిధిలోని దేవరయంజల్(శివ శివాని కాలనీ), సింగాయి పల్లి లో కమిషనర్ వెంకట్ గోపాల్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ......

అర్హులైన ప్రతి పేదవాడికి ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇల్లు రానివారు అధైర్య పడవద్దని, విడతల వారీగా అర్హులందరికీ ఇండ్లు వస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రమణమూర్తి, హౌసింగ్ డి ఈ అశోక్, హౌసింగ్ ఏఈ కమలాకర్, మాజీ ఉపసర్పంచ్ లు తిరుపతి, శంకర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టెంజింగ్ నార్గే సాహస అవార్డులకు దరఖాస్తులు ప్రారంభం

### జూన్ 30 వరకు కామన్ పోర్టల్‌లో దరఖాస్తు స్వీకరణ - జీవీ గోపాల్ రావు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 26):** సాహస రంగాల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అందించే టెంజింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డు-2024 కు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. భూమిపై, సముద్రంలో, ఆకాశంలో జరిగే సాహసయాత్రల్లో విశేషంగా రాణించిన వ్యక్తులకు ఒక్కో విభాగంలో ఒక అవార్డును ప్రదానం చేయనున్నారు. అలాగే, సాహస రంగంలో జీవితకాల సాధన చేసిన వారికి ప్రత్యేక అవార్డును కూడా అందజేస్తారు. ఈ అవార్డు కోసం దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు జూన్ 1 నుంచి జూన్ 30, 2025 వరకు కామన్ అవార్డ్స్ పోర్టల్ (https://awards.gov.in) ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి జీవీ గోపాల్ రావు తెలిపారు. ఆఫ్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు గత మూడు సంవత్సరాల్లో (2022, 2023, 2024) చేసిన సాహస కార్యాచరణల వివరాలు మాత్రమే సమర్పించాలి. మిగిలిన సంవత్సరాల్లో చేసిన కృషి ఈ అవార్డుకు పరిగణలోకి రాదని తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖను 76609 19518 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

## వర్షాకాలం ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి

◆ కమిషనర్ వెంకట్ రెడ్డి
◆ డెంగ్యూ, మలేరియా నివారణపై అవగాహన - తడి, పొడి చెత్తపై ప్రజలకు సమాచారం



సీజనల్ వ్యాధులు,తడి పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న కమీషనర్ వెంకట్ రెడ్డి

**కీసర,మేజర్ న్యూస్ (జూన్, 26):**

వర్షాకాలంలో ప్రబలే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి సూచించారు. మున్సిపల్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – “నీరు నిలిచే ప్రదేశాల్లో దోమలు పెరిగి, వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడం అలవర్చుకోవాలి. శుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉండగలం” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ కె. ప్రభు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కాలనీవాసులు కార్యక్రమానికి మంచి స్పందన తెలిపారు.

## పేదలపై విద్యుత్ అధికారుల జులుం

**- అధికారుల తీరు మారకపోతే ఉద్యమం - టిడిపి నేత మధుకర్ యాదవ్ హెచ్చరిక**

**చార్మినార్, మేజర్ న్యూస్:**

పాత బస్తి పరిధిలోని పేద హిందూ వర్గ ప్రజలపై విద్యుత్ బకాయిల పేరుతో విద్యుత్ అధికారులు జులుం ప్రదర్శిస్తున్నారని టిడిపి సీనియర్ నేత బీసీ నాయకులు మధుకర్ యాదవ్ విమర్శించారు. రెండు మూడు వేల బకాయిలు ఉంటేనే వాటికోసం పేదలపై విద్యుత్ శాఖ ఏఈ రాములు ఏడి మక్సుద్ జులుం ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయండి : స్పెషల్ ఆఫీసర్ శోభారాణి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 26)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొనీ అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ శోభరాణి అన్నారు. గురువారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో కుసుమ మాధురి, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, అదేవిధంగా సీజనల్ వ్యాధులు,అంటు రోగాలు, వ్యాపించకుండా మండలంలోని అన్ని గ్రామాలలో శానిటేషన్ పనులు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులు ,మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. వనమహోత్సవంలో భాగంగా 1,04,000 మొక్కలు పెంచేందుకు టార్గెట్ నిర్ణయించడం జరిగిందని అదేవిధంగా పిట్టింగ్ ప్లాంటింగ్ పనులు పూర్తి చేయాలని జాతీయ ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఉపాధి హామీ ఏపీఓ మాధవ్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ మంజుల, ఎక్సైజ్ ఎస్సై, ఐకెపి సిసిఎస్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి నడవడికను ఎంచుకోవాలి : మోకిల సిఐ వీరబాబు












శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 26) విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి నడవడికను ఎంచుకోవాలని మోకిల సిఐ వీరబాబు అన్నారు. మోకిల లో విద్యార్థులతో కలిసి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు డ్రగ్స్ వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దేలా అందరు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటే అదే ఎంతో ఆరోగ్యమణి తెలిపారు. ప్రస్తుతం కొంతమంది యువత మాదకద్రవ్యాల వలన చెడిపోతున్నారని, దానిని నివారించేందుకే పోలీసులు డ్రగ్స్ నివారణ పై పోరాటం చేస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మోకిల పోలీసులు, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్టీజ్ గ్రూప్ ది ప్రెస్టీజ్ సిటీలో "ది ప్రెస్టీజ్ హోమ్ ఫెస్ట్"ను ఆవిష్కరించింది



హైదరాబాద్,మేజర్ న్యూస్ః గృహ కొనుగోలు అనుభవాన్ని పునర్నిర్మించడానికి ఏర్పాటు చేసిన ఒక మైలురాయి చొరవలో, భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన, ఆరాధించబడే రియల్ ఎస్టేట్ డెవలపర్లలో ఒకటైన ప్రెస్టీజ్ గ్రూప్, రాజేంద్ర నగర్లోని ది ప్రెస్టీజ్ సిటీలో "ది ప్రెస్టీజ్ హోమ్ ఫెస్ట్"ను ప్రారంభించింది. ఈ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న, వారం రోజుల పాటు జరిగే ఫెస్ట్ హైదరాబాద్లో ప్రెస్టీజ్ కొనసాగుతున్న అన్ని నివాస ప్రాజెక్టులను ఒకే తాటిపైకి తెస్తుంది, ఇది ఆశావహులైన గృహయజమానులకు, పెట్టుబడిదారులకు సమగ్రమైన, లీనమయ్యే అనుభవాన్ని సృష్టిస్తుంది. హోమ్ ఫెస్ట్ను హైదరాబాద్లోని సేల్స్ హెడ్ వందన శ్రీవాత్సవ సాంప్రదాయ దీపం వెలిగించే వేడుకతో ప్రారంభించారు, ఇది త్వరగా నగర రియల్ ఎస్టేట్ క్యాలెండర్లో గుర్తించదగిన తేదీగా మారుతున్న ఒక కార్యక్రమానికి ఉత్సాహభరితమైన ప్రారంభాన్ని సూచిస్తుంది. గృహ కొనుగోలును మరింత సజావుగా, సమాచారంతో రూపొందించడానికి రూపొందించబడిన ది ప్రెస్టీజ్ హోమ్ ఫెస్ట్ ఈ క్రింది వాటిని అందిస్తుంది. కొనసాగుతున్న అన్ని ప్రెస్టీజ్ ప్రాజెక్టుల క్యూరేటెడ్ షోకేస్ వ్యక్తిగతీకరించిన సైట్ పర్యటనలు, నిపుణుల సంప్రదింపులు ప్రత్యేకమైన ఫెస్ట్-టైమ్ లాంచ్ ఆఫర్లు, సౌకర్యవంతమైన చెల్లింపు ప్రణాళికలు ప్రీమియం అపార్ట్మెంట్ల నుండి లగ్జరీ విల్లాల వరకు ఇళ్లను అన్వేషించడానికి సింగిల్-విండో గమ్యస్థానం. జూన్ 14 నుండి జూన్ 29, 2025 వరకు నడుస్తున్న ఈ కార్యక్రమం ఇప్పటికే పెట్టుబడిదారులు మరియు తుది-వినియోగదారుల నుండి బలమైన ఆసక్తిని సృష్టించింది, ఇది హైదరాబాద్లో ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ లివింగ్, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న కమ్యూనిటీలకు పెరుగుతున్న డిమాండ్ను నొక్కి చెబుతుంది. ఈ చొరవతో, ప్రెస్టీజ్ గ్రూప్ ఆవిష్కరణ, పారదర్శకత, కస్టమర్-కేంద్రీకృతతకు తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది - దాని వారసత్వాన్ని నిర్వచించే విలువలు.

## 'ఉద్యమకారుల సంక్షేమంకోసం ప్రభుత్వం ముందుకు రావాలి'



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో పాల్గొన్న తొలి,మలి ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రజాగాయని విమల, తెలంగాణ సాంస్కృతక సారథి వెన్నల గద్దర్, సీపీఐ నేత అజీజ్పాష,హైకోర్టు మాజీ జస్టిస్ చంద్రకుమార్,శ్రీహరి,హరీత్ రుడా, ప్రొ.ననుమాస స్వామి(తెలంగాణ తొలి ఉద్యమ వాగ్గేయకారుడు), మన్నారం నాగరాజు,చిన్నరాములు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం తెలంగాణఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తక్షణమే కార్యచరణమొదలు పెట్టాలని నేతలు పిలిపునిచ్చారు.గత ప్రభుత్వం తప్పిదాలను పదే పదే వల్లెవేయడం గాక తాము ఏం చేస్తున్నామో సీఎం రేవంత్రెడ్డి చేసి చూపాలని కోరారు.

# ఆదిత్య నగర్ కాలనీలో అభివృద్ధి పనులు ప్రారంభం

హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతం ఆదిత్య నగర్ కాలనీలో రూ.22 లక్షలతో సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డును త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అధికారులకు సరైన లెవెల్స్ పాటించి రోడ్డు నిర్మించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మించాలని గుత్తేందారులకు సూచించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు పి.కృష్ణ, పి.రాజేందర్ ప్రసాద్, మురళీధర్ రెడ్డి, భిక్షపతి, రామకృష్ణ, చంద్ర శేఖర్, వెంకటేష్, బలరామ్, శంకర్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారు



శంషాబాద్యం, మేజర్ న్యూస్ (జూన్ 26) : శంషాబాద్ మున్సిపల్ లోని అంబేద్కర్ చౌరస్తాలో శంషాబాద్ మున్సిపల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడులు పిల్లనగ్రోవిల సంజయ్ యాదవ్ శేఖర్ యాదవ్ ల ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వరు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి

**శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్**






శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 26) డ్రగ్స్ నివారణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం రోజున శంకర్పల్లిలోని రేవతి స్కూల్లో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. బుధవారం రోజు యాంటీ డ్రగ్స్ పై నిర్వహించిన పోటీలలోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు ఇప్పించినందుకు పూలపల్లి కృష్ణారెడ్డి నీ సన్మానించిన లబ్ధిదారులు



గండిపేట్, మేజర్ న్యూస్ ( జూన్ 26)కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు రేషన్ కార్డులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేసిన లబ్ధిదారులు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి తమకు రేషన్ కార్డు లేక చాలా ఇబ్బందులకు గురయ్యామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తమకు రేషన్ కార్డులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమకు రేషన్ కార్డులు ఇప్పించిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు . ఈ సందర్భంగా కృష్ణారెడ్డి కి శాంతినగర్ కాలనీవాసులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కట్ట విష్ణు, శ్రీనివాస్ ముదిరాజ్, లక్ష్మణ్, శంకర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.